# SRI A.S.N.M Government College (A),
## Palakol, W.G.Dist

## Paper Clips for the Month of August-2026

## 01-08-2026

Name of the Activity: WORLD WEB DAY

ఈనాడు
epaper.eenadu.net

### వెబ్ ఆవిర్భావ దినోత్సవం

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెబ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంకేతిక నిపుణుడు పీరవల్లి ఎం.కె. ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటర్‌నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం పెరిగిన తీరుపై విద్యార్థులకు వివరించారు. సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యం తెలియజేయడంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో వెబ్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ప్రిన్సిపల్ రత్నమాణిక్యం చేతుల మీదుగా ప్రసాద్‌ను సత్కరించారు. అధ్యాపకులు టి.కృష్ణ, బూసి వెంకటస్వామి, సుమలత పాల్గొన్నారు.



ప్రసాద్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

Date : 02/08/2026 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI ) PageNo :

గ్రేటర్ టుడే

# ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం





పాలకొల్లు,ఆగస్టు 02,(గ్రేటర్ టుడే) : ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. నేటి విద్య, ఉపాధి, పరిశోధన ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం మాట్లాడుతూ సమాచార సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు వెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా సురక్షితంగా ఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి.సుమలత, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవికుమార్. అధ్యాపకులు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి విజయలక్ష్మి, టి.వేణు మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.




## పాలకొల్లు:వెబ్ ఆవిర్భావంపై అవగాహన సదస్సు

పాలకొల్లులోని శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో శనివారం ప్రపంచ వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. రత్నమాణిక్యం మాట్లాడారు. వెబ్ ఆవిర్భావం, దాని ఆధునిక వినియోగంపై విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం



(తెలంగాణ అవతరణ ప్రతినిధిపాలకొల్లు,) ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం, ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. నేటి విద్య, ఉపాధి, పరిశోధన మరియు ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ, సమాచార సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు వెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి, జి వేణు మాధురి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

డెమోక్రసీ న్యూస్

APTEL/2013/53941 అనుక్షణం - సామాన్యుల పక్షం

సంపుటి : 13 సంచిక : 119 పేజీలు : 08 ఆదివారం 02 - 08 - 2026 వెల రూ. 3 రూ/

NTR, Guntur,Palnadu, Krishna,Eluru,East,West, Kakinada,Konaseema, Anakapalli,Visakhapatnam,Alluri Seetharamaraju,Nellore, Kadapa..

Hyderabad, Medchal Malkajgiri, Rangareddy, Medak, Kamareddy, Nalgonda, Jangaon, Warangal , Siddipet, Karimnagar

# శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ కళాశాల విద్యార్థుల క్రీడా ప్రతిభ: ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం అభినందనలు





**డెమోక్రసీ ప్రతినిధి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఆగస్టు 01 :** స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె.పవన్ కుమార్, వై. శివరాం,వి.సతీష్,పి. తరుణ్ కుమార్, టి.అనిల్ కుమార్, కె.వంశీ సాయి దుర్గ, జి. దుర్గాప్రసాద్, జి. చరణ్ కుమార్,టి.కృపా కిరణ్,పి.అక్షయ్, బి. యుగంధర్, జి.గుణశేఖర్, జె. సాయికుమార్, జి. మహేష్ బాబు,ఎస్.ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు.బాలికల విభాగం నుండి కె విజయలక్ష్మి ప్రతిభ చాటారు.వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి. దుర్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ వి.వెంకట స్వామి,ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి. సుమలత, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

తెలుగు దినపత్రిక
# డెమోక్రసీ న్యూస్
APTEL/2013/53941 అనుక్షణం - సామాన్యుల పక్షం

సంపుటి : 13 | సంచిక : 119 | పేజీలు : 08 | ఆదివారం | 02 - 08 - 2026 | వెల రూ. 3 రూ/

NTR, Guntur,Palnadu, Krishna,Eluru,East,West, Kakinada,Konaseema, Anakapalli,Visakhapatnam,Alluri Seetharamaraju,Nellore, Kadapa..
Hyderabad, Medchal Malkajgiri, Rangareddy, Medak, Kamareddy, Nalgonda, Jangaon, Warangal , Siddipet, Karimnagar

# ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం




**డెమోక్రసీ ప్రతినిధి పాలకొల్లు, ఆగస్టు 1 :** ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం (ఔశీతీశ్రీ఺ ఔఱ఺వ ఔవఎ ఱఖఎ) సందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం అధ్యక్షత వహించారు.ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం,ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర,డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత,సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు.నేటి విద్య, ఉపాధి,పరిశోధన మరియు ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ,సమాచార సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు వెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత,కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి,జి వేణు మాధురి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని. వెబ్ అవగాహన కార్యక్రమంలో. ప్రిన్సిపల్ రత్న మాణిక్యం..



నమస్తే సీమాంధ్ర: పాలకొల్లు, అగస్టు 1: ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవంనందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం, ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. నేటి విద్య, ఉపాధి, పరిశోధన మరియు ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ, సమాచార సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులువెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా, సురక్షితంగాఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవికు మార్, అధ్యాపకులు డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి, జి వేణు మాధురి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార మార్పిడిలో ఇంటర్నెట్ పాత్ర కీలకం

**ఏఎస్ఎన్ఎం కళాశాలలో అవగాహన సదస్సు**



**పాలకొల్లు/ప.గో. జిల్లా, ఆగస్టు 1, (ఆజాద్ న్యూస్):** డిజిటల్ యుగంలో విద్య, ఉపాధి, పరిశోధన రంగాల్లో వెబ్ టెక్నాలజీ పాత్ర అత్యంత కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం (వరల్డ్ వైడ్ వెబ్ డే) సందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా వీరవల్లి ఎం.కె ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధి, సైబర్ భద్రతపై విద్యార్థులకు ఆయన సమగ్రంగా వివరించారు. డిజిటల్ వనరులను విద్యార్థులు బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి. సుమలత, అధ్యాపకులు సిహెచ్ రవికుమార్, డాక్టర్ ఎం. రామకృష్ణ, డాక్టర్ వి. విజయలక్ష్మి, జి. వేణు మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.

నవసమాజానికి శ్రీకారం ఆజాద్

# సమాచార మార్పిడిలో ఇంటర్నెట్ పాత్ర కీలకం

**ఎస్ఎస్ఎం కళాశాలలో అవగాహన సదస్సు**

**పాలకొల్లు/ప.గో. జిల్లా, అగస్టు 1, (ఆజాద్ న్యూస్):** డిజిటల్ యుగంలో విద్య, ఉపాధి, పరిశోధన రంగాల్లో వెబ్ టెక్నాలజీ పాత్ర అత్యంత కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం (వరల్డ్ వైడ్ వెబ్ డే) సందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా వీరవల్లి ఎం.కె ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధి, సైబర్ భద్రతపై విద్యార్థులకు ఆయన సమగ్రంగా వివరించారు. డిజిటల్ వనరులను విద్యార్థులు బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.



కృష్ణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి. సుమలత, అధ్యాపకులు సిహెచ్ రవికుమార్, డాక్టర్ ఎం. రామకృష్ణ, డాక్టర్ వి. విజయలక్ష్మి, జి. వేణు మాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.

రిపోర్టర్స్ కావలెను

ది ఇన్వెస్టిగేషన్
RNI: APTEL/2014/54021
తెలుగు జాతీయ దిన పత్రిక
THE INVESTIGATION
NATIONAL TELUGU DAILY
సంపుటి : 13 సంచిక 177 | ఆదివారం ఆగష్టు-2 2026
Volume : 13 Issue :177 | Sunday, August-2, 2026
పేజీలు : 4 | వెల: 1/-
Pages : 4 | Price : 1/-
PUBLISHED FROM: VISAKHAPATNAM, NALGONDA | Circulated In : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HARI)

ప్రకటనలకు సంప్రదించండి

# ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం

**పాలకొల్లు, (దిఇన్వెస్టిగేషన్):** ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం, ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. నేటి విద్య, ఉపాధి, పరిశోధన మరియు ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ, సమాచార సాంకేతిక



రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు వెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టీ కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జీ సుమలత, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవి కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం రామకృష్ణ, డాక్టర్ వి విజయలక్ష్మి, జి వేణు మాధురి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల చేతిలో
ఆయుధం
The Common People's Voice
www.ayudamdaily.com

Date of Publish : 01 August 2026, 4:39 pm
Posted by : AYUDAM DAILY

# డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రతపై విద్యార్థులకు అవగాహన



పాలకొల్లు:ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం, ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వీరవల్లి ఎం.కె ప్రసాద్ వివరించారు.ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవం (World Wide Web Day) సందర్భంగా పాలకొల్లులోని అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం, ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. నేటి విద్య, ఉపాధి, పరిశోధన ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం మాట్లాడుతూ, సమాచార సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు వెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ సుమలత, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు రవికుమార్, అధ్యాపకులు రామకృష్ణ, విజయలక్ష్మి, వేణు మాధురి విద్యార్థులు పాల్గొన్నారు.

Copyright © 2026 AYUDAM DAILY. All rights reserved.

వార్తలు వెలుగు లోనికి తెచ్చే

వేగుచుక్క

దినపత్రిక

ఆగస్టు 1, 2026



# ఇంటర్నెట్ తో సాంకేతికంగా దేశం అభివృద్ధి చెందింది. ప్రపంచ వెబ్ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం.

ప్రపంచ వ్యాప్త వెబ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం

పాలకొల్లు, ఆగస్టు 1, (వేగుచుక్కన్యూస్) వ్యాప్త వెబ్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లులోని అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వీరవల్లి ఎం.కె ప్రసాద్ ప్రపంచ వ్యాప్త వెబ్ ఆవిర్భావం, ఇంటర్నెట్ సాంకేతికత అభివృద్ధిలో వెబ్ పాత్ర, డిజిటల్ యుగంలో వెబ్ వినియోగం, సైబర్ భద్రత, సమాచార మార్పిడిలో వెబ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. నేటి విద్య, ఉపాధి, పరిశోధన మరియు ఆవిష్కరణలలో వెబ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ, సమాచార సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులు వెబ్ సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో డిజిటల్ వనరులను బాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉపయోగించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకులు సిహెచ్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం రామకృష్ణ,డాక్టర్ వి విజయలక్ష్మి, జి వేణు మాధురి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేగుచుక్క దినపత్రిక | © 2026 [illegible] - All Rights Reserved.

01-08-2026


# గ్రేటర్ టుడే


## ఏయస్‌యన్‌యం ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థుల క్రీడా ప్రతిభ

### - అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం



పాలకొల్లు,ఆగస్టు 02,(గ్రేటర్ టుడే) : స్థానిక ఏయస్‌యన్‌యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె.పవన్ కుమార్, వై.శివరాం, వి.సతీష్, పి. తరుణ్ కుమార్, టి.అనిల్ కుమార్, కె.వంశీ సాయి దుర్గ, జి.దుర్గాప్రసాద్, జి.చరణ్ కుమార్, టి.కృపా కిరణ్, పి.అక్షయ్, బి.యుగంధర్, జి.గుణశేఖర్, జె.సాయికుమార్, జి.మహేష్ బాబు, ఎస్.ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు. బాలికల విభాగం నుండి కె.విజయలక్ష్మి ప్రతిభ చాటారు. వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి.దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ బి. వెంకట స్వామి, ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి.సుమలత, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.




## పాలకొల్లు ఏఎస్ఎన్ఎం కళాశాలలో క్రీడాకారుల అభినందన సభ

పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ డాక్టర్ కే. రత్న మాణిక్యం తెలిపారు.

# శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ కళాశాల ( స్వయం ప్రతిపత్తి ) విద్యార్థుల క్రీడా ప్రతిభ: ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం అభినందనలు



(తెలంగాణ అవతలను ప్రతినిధి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు) స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె. పవన్ కుమార్, వై. శివరాం, వి. సతీష్, పి. తరుణ్ కుమార్, టి. అనిల్ కుమార్, కె. వంశీ సాయి దుర్గ, జి. దుర్గాప్రసాద్, జి. చరణ్ కుమార్, టి. కృపా కిరణ్, పి. అక్షయ్, బి. యుగంధర్, జి. గుణశేఖర్, జె. సాయికుమార్, జి. మహేష్ బాబు, ఎస్. ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు. బాలికల విభాగం నుండి కె విజయలక్ష్మి ప్రతిభ చాటారు. వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరుగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి. దుర్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ బి. వెంకట స్వామి, ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి. సుమలత, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

తెలుగు దినపత్రిక
డెమోక్రసీ న్యూస్
APTEL/2013/53941 అనుక్షణం - సామాన్యుల పక్షం
సంపుటి : 13 సంచిక : 119 పేజీలు : 08 ఆదివారం 02 - 08 - 2026 వెల రూ. 3 రూ/
NTR, Guntur,Palnadu, Krishna,Eluru,East,West, Kakinada,Konaseema, Anakapalli,Visakhapatnam,Alluri Seetharamaraju,Nellore, Kadapa,.
Hyderabad, Medchal Malkajgiri, Rangareddy, Medak, Kamareddy, Nalgonda, Jangaon, Warangal , Siddipet, Karimnagar

# శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ కళాశాల విద్యార్థుల క్రీడా ప్రతిభ: ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం అభినందనలు





డెమోక్రసీ ప్రతినిధి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఆగస్టు 01 : స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె.పవన్ కుమార్, వై. శివరాం,వి.సతీష్,పి. తరుణ్ కుమార్, టి.అనిల్ కుమార్, కె.వంశీ సాయి దుర్గ, జి. దుర్గాప్రసాద్, జి. చరణ్ కుమార్,టి.కృపా కిరణ్,పి.అక్షయ్, బి. యుగంధర్, జి.గుణశేఖర్, జె. సాయికుమార్, జి. మహేష్ బాబు,ఎస్.ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు.బాలికల విభాగం నుండి కె విజయలక్ష్మి ప్రతిభ చాటారు.వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి. దుర్గారావు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ బి.వెంకట స్వామి,ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి. సుమలత, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

నమస్తే సీమాంధ్ర

అనంతపురం/(శ్రీ సత్యసాయి జిల్లా) వార్తలు

# శ్రీ ఏయస్‌యన్‌యం ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థుల క్రీడా ప్రతిభ: ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం అభినందనలు..

నమస్తే సీమాంధ్ర, ఆగస్టు 01: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు: స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె. పవన్ కుమార్, వై. శివరాం, వి.సతీష్, పి. తరుణ్ కుమార్, టి. అనిల్ కుమార్, కె.వంశీ నాయుడు దుర్గ, జి.దుర్గాప్రసాద్, జి. చరణ్ కుమార్, డి. కృపాకిరణ్, పి. అక్షయ్, బి. యుగంధర్, జి. గుణశేఖర్, జె. సాయికుమార్, జి. మహేష్ బాబు, ఎస్. ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు. బాలికల విభాగం నుండి కె విజయలక్ష్మి ప్రతిభ చాటారు. వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి. దుర్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ వి. వెంకట స్వామి, ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి. సుమలత, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.



రిపోర్టర్స్ కావలెను

ఇన్వెస్టిగేషన్
తెలుగు జాతీయ దిన పత్రిక
THE INVESTIGATION
NATIONAL TELUGU DAILY

ప్రకటనలకు సంప్రదించండి

Volume : 12 Issue :177 Sunday, August-2, 2026

# శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి ) విద్యార్థుల క్రీడా ప్రతిభ

## ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం అభినందనలు



**పాలకొల్లు,(దిఇన్వెస్టిగేషన్):** స్థానిక ఏ యస్ యన్ యం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె. పవన్ కుమార్, వై. శివరాం, వి. సతీష్, పి. తరుణ్ కుమార్, టి. అనిల్ కుమార్, కె. వంశీ సాయి దుర్గ, జి. దుర్గాప్రసాద్, జి. చరణ్ కుమార్, టి. కృపా కిరణ్, పి. అక్షయ్, బి. యుగంధర్, జి. గుణశేఖర్, జె. సాయికుమార్, జి. మహేష్ బాబు, ఎస్. ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు. బాలికల విభాగం నుండి కె విజయలక్ష్మి ప్రతిభ చాటారు. వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి. దుర్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ బి. వెంకట స్వామి, ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి. సుమలత, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు అభినందన : ప్రిన్సిపల్

**ప్రజాశక్తి - పాలకొల్లు**

స్థానిక ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్-23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో బాలుర విభాగం నుండి కె.పవన్ కుమార్, వై.శివరాం, వి.సతీష్, పి.తరుణ్ కుమార్, టి.అనిల్ కుమార్, కె.వంశీ సాయి దుర్గ, జి.దుర్గాప్రసాద్, జి.చరణ్ కుమార్, టి.కృపా కిరణ్, పి.అక్షయ్, బి.యుగంధర్, జి.గుణశేఖర్, జె.సాయికుమార్, జి.మహేష్ బాబు, ఎస్.ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు. బాలికల విభాగం నుండి కె.విజయలక్ష్మి ప్రతిభ చాటారు. వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న 'అమరావతి ఛాంపియన్ కప్' పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి.దుర్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్చార్జి డాక్టర్ రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ బి.వెంకట స్వామి, ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్, కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి.సుమలత, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.



ప్రభిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

విశ్వ చిత్రకళ

# శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల విద్యార్థుల క్రీడా ప్రతిభను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం



విశ్వచిత్రకళ,ఆగష్టు పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. అండర్–23 విభాగంలో కళాశాల డిగ్రీ విద్యార్థులు పలు క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, రాష్ట్ర కీర్తిని దేశస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు.ఇటీవల నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో బాలుర విభాగం నుండి కె పవన్ కుమార్, వై శివరాం, వి సతీష్, పి తరుణ్ కుమార్,టి అనిల్ కుమార్,కె.వంశీ సాయి దుర్గ జి దుర్గాప్రసాద్, జి చరణ్ కుమార్, టి కృపాకిరణ్,సి అక్షయ్, బి యుగంధర్, జి గుణశేఖర్, జె సాయికుమార్, జి మహేష్ బాబు, ఎస్ ప్రవీణ్ కుమార్ ముందంజలో నిలిచారు. బాలికల విభాగం నుండి కె విజయలక్ష్మి ప్రతిభ చాటారు. వీరందరూ త్వరలో జిల్లా స్థాయిలో నిర్వహించే అమరావతి ఛాంపియన్స్ కప్ పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ పి దుర్గారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి కృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ తెలుగు శాఖాధిపతి డాక్టర్ బి వెంకట స్వామి, ఆంగ్ల శాఖాధిపతి శామ్యూల్ కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి జి. సుమలత, ఇతర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

07-08-2026

Name of the Activity: ONLINE ADMISSIONS

ఆంధ్రజ్యోతి

# ఏఎస్ఎన్ఎంలో డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

పాలకొల్లు అర్బన్, ఆగస్టు6(ఆంధ్రజ్యోతి): ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ఆన్‌లైన్‌లో ప్రారంభించినట్టు ప్రిన్సిపాల్ కెరత్నమాణిక్యం తెలిపారు. గురువారం కళాశాలలో బ్రోచర్లను విడుదల చేశారు. దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉందన్నారు. జేకేసీ ద్వారా వివిధ కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలతో ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు. వృత్తి విద్యాకోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవచ్చన్నారు.

07/08/2026 | West Godavari District | Page : 8
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

యలమంచిలి: పాలకొల్లు శ్రీఅద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో డిగ్రీ కోర్సులో ఆన్‌లైన్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ కె.రత్నమాణిక్యం తెలిపారు. కళాశాలలో గురువారం ఆమె అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితే ప్రభుత్వం నుంచి అందే వివిధ పథకాలతో పాటు, కళాశాలలో అందించబడుతున్న కోర్సుల వివరాలు, దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వంచే నడపబడుతున్న హాస్టల్ సౌకర్యాల గురించి వివరించారు. కళాశాల స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడం వలన నోడల్ సెంటర్‌గా వ్యవహరిస్తూ జాబ్ మేళా ద్వారా క్యాంపస్ సెలక్షన్‌లు జరగుతున్నాయన్నారు. కళాశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణం, సొంత ప్రయోగశాలలు, డిజిటల్ క్లాసు రూమ్‌లతో పాటు విద్యార్థినులకు టైలరింగ్, మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ వర్క్‌లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్‌ల పంపిణీ చేస్తున్నామన్నారు. కళాశాలలో సింగిల్ మేజర్ కోర్సులతో బీఎస్సీ (మ్యాథ్స్ /కంప్యూటర్ సైన్స్/కెమిస్ట్రీ/ఫిజిక్స్ /బోటనీ/జువాలజీ/స్టాటటిక్స్), బీకాం (జనరల్), బీకాం కంప్యూటర్స్ అప్లికేషన్, బీఏ (ఎకనామిక్స్ /పొలిటికల్ సైన్స్/హిస్టరీ)లతో పాటు ఎంఏ ఎకనామిక్స్, ఎంకాం, ఎంఎస్సీ (అక్వాకల్చర్), ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ), ఎంఎస్సీ (బోటనీ) వంటి పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడ్మిషన్‌లు పొందవచ్చని ప్రిన్సిపల్ డా కె రత్నమాణిక్యం తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి శ్రీకృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత, జూవాలజీ శాఖాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ, ఇంగ్లీష్ లెక్చరర్ శామ్యూల్, అడ్మిషన్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, లెక్చరర్లు**

రిపోర్టర్స్ కావలెను
ఫోన్: 7013760167, 9948720399,9290075117

ది
RNI: APTEL/2014/54523
ఇన్వెస్టిగేషన్
తెలుగు జాతీయ దిన పత్రిక
THE INVESTIGATION
NATIONAL TELUGU DAILY
సంపుటి : 13 సంచిక: 181 | శుక్రవారం ఆగష్టు-7 2026
Volume : 13 Issue :181 | Friday, August-7, 2026
పేజీలు : 4 | వెల: 1/-
Pages : 4 | Price : 1/-
PUBLISHED FROM: VISAKHAPATNAM, NALGONDA | Circulated in : ANDHRA PRADESH & TELANGANA | Editor:KAMPELLI NAGESWARA RAO | Associate Editor:N.ARUN BHASKAR (HARI)

ప్రకటనలకు సంప్రదించండి
ది ఇన్వెస్టిగేషన్ తెలుగు జాతీయ దినపత్రికలో అన్ని రకముల వ్యాపార ప్రకటనలు, మరియు మీ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియచేసేందుకు సంప్రదించండి
ఫోన్: 7013760167, 9948720399,9290075117

# పాలకొల్లులో శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ప్రవేశాల ప్రారంభం



పాలకొల్లు,(దిఇన్వెస్టిగేషన్): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల ఆన్‌లైన్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం తెలిపారు. ఈ సందర్భంగా అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సులు, ప్రభుత్వ పథకాలు, వసతులపై వివరించారు. ఇంటర్మీడి యట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశా లలో చేరడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన ఈ కళాశాల నోడల్ సెంటర్‌గా పనిచేస్తూ జాబ్ మేళాల ద్వారా క్యాంపస్ నియా మకాలు నిర్వహిస్తోందని చెప్పారు. విశాలమైన ప్రాంగణం, క్రీడా మైదానాలు, సొంత ప్రయో గశాలలు, డిజిటల్ తరగతి గదులు వంటి ఆధు నిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అదనంగా టైలరింగ్, మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, ఏసీ మెకానిజం, సబ్బుల తయారీ, సేంద్రియ దాల్చిట్ల తయారీ వంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలను అందిస్తున్నామని, శిక్షణ పూర్తిచేసిన వారికి ఉచిత కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బీఎస్సీ, బీకాం, బీఏ సింగిల్ మేజర్ కోర్సులతో పాటు ఎంఏ ఎకనామిక్స్, ఎంకాం, ఎంఎస్సీ అక్వాకల్చర్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, బోటనీ వంటి పీజీ కోర్సులు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్



డెస్క్ ద్వారా నేరుగా ప్రవేశాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. శ్రీకృష్ణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. బూసి వెంకటస్వామి, అకడమిక్ కోఆర్డినేటర్ జి. సుమలత, జువాలజీ శాఖాధిపతి డా. ఎం. రామకృష్ణ, ఆంగ్ల విభాగాధిపతి కె. శామ్యూల్, అడ్మిషన్ కోఆర్డినేటర్ పి. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

3

# ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం



**పాలకొల్లు / ప.గో జిల్లా, ఆగస్టు 6 (ఆజాద్ న్యూస్):** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (ఏఎస్ఎన్ఎం) ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో ఆన్‌లైన్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం తెలిపారు. ఈ మేరకు అడ్మిషన్ల కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాబ్ మేళాల ద్వారా క్యాంపస్ సెలక్షన్లు నిర్వహిస్తున్నామని, నాణ్యమైన విద్యతో పాటు వృత్తి నైపుణ్య శిక్షణ (టైలరింగ్, మగ్గం వర్క్, ఏసీ మెకానిజం తదితర) అందిస్తున్నామన్నారు. తక్కువ ఫీజులతో బీఎస్సీ, బీకాం, బీఏ కోర్సులతో పాటు పీజీ కోర్సులు సైతం ఇక్కడ అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలోని హెల్ప్ డెస్క్ ద్వారా నేరుగా అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

# శ్రీ ఏయస్‌యన్‌యం ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో ప్రారంభమైన డిగ్రీ ప్రవేశాలు.

## - ప్రిన్సిపల్,కే రత్న మాణిక్యం..

నమస్తే సీమాంధ్ర, 06: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు : స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో డిగ్రీ కోర్సులలో ఆన్లైన్‌లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితే ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాలతో పాటు,కళాశాలలో అందించబడుతున్న కోర్సుల వివరాలు ,దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వంచే నడుపబడుతున్న హాస్టల్ సౌకర్యాలగూర్చి వివరించారు.అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వయంప్రతిపత్తి కలిగి నోడల్ సెంటర్ గా వ్యవహరింపబడుతూ జాబ్ మేళా ద్వారా క్యాంపస్ సెలక్షన్ లు జరపుతున్నామని, కళాశాలలో విశాలమైన ప్రాంగణం ఉండి,ఆటస్థలాలు,సొంత ప్రయోగశాలలు, డిజిటల్ క్లాసురూమ్స్‌లతో పాటు విద్యార్థునులకు టైలరింగ్ శిక్షణ, మగ్గం వర్క్ ,ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ .శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్ ల పంపిణీ. విద్యార్థులకు ఏసి మెకానిజంలో శిక్షణ,స్నానం చేసే సబ్బుల తయారీలో శిక్షణ,సేంద్రీయ ముడి పదార్థాలను ఉపయోగించి చాక్లెట్ ల తయారీలో శిక్షణ వంటివి ఏర్పాటు చేసినట్లు తెల్పారు.ప్రభుత్వ కళాశాలలో ఫీజులు చాలా తక్కువని ,నిష్ణాతులైన అధ్యాపకుల బృందంతో నిరంతర సిసి కెమెరాల పర్యవేక్షణలో కళాశాల నడపబడుతుందని, సింగల్ మేజర్ కోర్సులతో బి యస్సీ (మ్యాథ్స్ / కంప్యూటర్ సైన్స్ /కెమిస్ట్రీ/ఫిజిక్స్ /బోటనీ/జువాలజీ/స్టాటిటిక్స్ ) ,బీకాం (జనరల్ ),బికాం కంప్యూటర్స్ అప్లికేషన్ ,బి ఏ (ఏకనామిక్స్



/పొలిటికల్ సైన్స్ /హిస్టరీ)లతో పాటు యంఏ ఏకనామిక్స్ , యంకాం,యం యస్సీ (అక్వాకల్చర్), యం యస్సీ (అర్గానిక్ కెమిస్ట్రీ),యం యస్సీ (బోటనీ)వంటి పీజీ కోర్సులు నిర్వహించబడుతున్నాయని ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడ్మిషన్ లు పొందవచ్చని ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ టీ శ్రీకృష్ణ,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా బూసి వెంకటస్వామి ,అకడమిక్ కో ఆర్డినేటర్ జి సుమలత, జువాలజీ శాఖాధిపతి డా యం రామకృష్ణ ,ఆంగ్ల విభాగాధిపతి కె శామ్యూల్ ,అడ్మిషన్ కోఆర్డినేటర్ పి శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వ చిత్రకళ


## పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో ప్రారంభమైన డిగ్రీ ప్రవేశాలు



విశ్వచిత్రకళ,జూలై పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల(స్వయంప్రతిపత్తి) లో డిగ్రీ కోర్సులలో ఆన్లైన్ లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం తెలిపారు.గురువారం అడ్మిషన్ కరపత్రాన్నిఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితే ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాలతో పాటు, కళాశాలలో నిర్వహిస్తున్న కోర్సుల వివరాలు,దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న హాస్టల్ సౌకర్యాలు వివరించారు.అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వయంప్రతిపత్తి కలిగి నోడల్ సెంటర్ గా వ్యవహరిస్తోందని, జాబ్ మేళా ద్వారా క్యాంపస్ సెలక్షన్లునిర్వహిస్తున్నామని ,కళాశాలలో విశాలమైన ప్రాంగణం, ఆటస్థలాలు,సొంత ప్రయోగశాలలు డిజిటల్ క్లాసురూమ్స్ లతో పాటు విద్యార్థునులకు టైలరింగ్ శిక్షణ,మగ్గం వర్క్,ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ, శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్ ల పంపిణీ, ఏసి మెకానిజంలో శిక్షణ, సబ్బుల తయారీలో శిక్షణ,సేంద్రీయ ముడి పదార్థాలను ఉపయోగించి చాక్లెట్ ల తయారీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ కళాశాలలో ఫీజులు చాలా తక్కువని ,నిష్ణాతులైన అధ్యాపకుల బృందంతో నిరంతర సిసి కెమేరాల పర్యవేక్షణలో కళాశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగల్ మేజర్ కోర్సులతో బియస్సీ (మ్యాథ్స్/కంప్యూటర్సైన్స్ /కెమిస్ట్రీ/ఫిజిక్స్ /బోటనీ/జువాలజీ/ స్టాటిటిక్స్ ),బికాం (జనరల్),బికాం కంప్యూటర్స్ అప్లికేషన్ ,బిఏ (ఎకనామిక్స్ /పొలిటికల్ సైన్స్ /హిస్టరీ) లతో పాటు యం ఏ ఏకనామిక్స్,యంకాం,యంయస్సీ (అక్వాకల్చర్), యంయస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ,యంయస్సీ (బోటనీ)వంటి పిజి కోర్సులు నిర్వహిస్తున్నామని ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడ్మిషన్ లు పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి శ్రీకృష్ణ,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ బూసి వెంకటస్వామి, అకడమిక్ కో ఆర్డినేటర్ జి సుమలత,జువాలజీ శాఖాధిపతి డాక్టర్ యం రామకృష్ణ ,ఆంగ్ల విభాగాధిపతి కె శామ్యూల్,అడ్మిషన్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వార్తలు వెలుగు లోనికి తెచ్చే
వేగుచుక్క
దినపత్రిక
ఆగస్టు 6, 2026



# ప్రారంభమైన డిగ్రీ కళాశాల

వేగుచుక్క న్యూస్ (పెందుర్తి) 6/8/2026 గోదావరిజిల్లా పాలకొల్లు
శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి లో ప్రారంభమైన డిగ్రీ ప్రవేశాలు
స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల స్వయంప్రతిపత్తి లో డిగ్రీ కోర్సులలో ఆన్లైన్ లో ప్రవేశాలు
ప్రారంభమైనట్లు
ప్రిన్సిపాల్ డా కె రత్న మాణిక్యం తెలియజేశారు ఈ సందర్భంగా అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితే ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాలతో పాటు,కళాశాలలో అందించబడుతున్న కోర్సుల వివరాలు ,దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వంచే నడపబడుతున్న హాస్టల్ సౌకర్యాలగూర్చి వివరించారు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వయంప్రతిపత్తి కలిగి నోడల్ సెంటర్ గా వ్యవహరింపబడుతూ జాబ్ మేళా  ద్వారా క్యాంపస్ సెలక్షన్ లు జరపుతున్నామని,కళాశాల లో విశాలమైన ప్రాంగణం ఉండి,ఆటస్థలాలు సొంత ప్రయోగశాలలు డిజిటల్ క్లాసురూమ్స్ లతో పాటు విద్యార్థునులకు టైలరింగ్ శిక్షణ మగ్గం వర్క్ ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్ ల పంపిణీ, విద్యార్థులకు ఏ సి మెకానిజంలో శిక్షణ స్నానం చేసే సబ్బుల తయారీలో శిక్షణ,సేంద్రీయ ముడి పదార్ధాలను ఉపయోగించి చాక్లెట్ ల తయారీలో శిక్షణ వంటివి ఏర్పాటు చేసినట్లు తెల్పారు.ప్రభుత్వ కళాశాలలో ఫీజులు చాలా తక్కువని నిష్ణాతులైన అధ్యాపకుల బృందంతో నిరంతర సిసి కెమెరాల పర్యవేక్షణలో కళాశాల నడపబడుతుందని సింగల్ మేజర్ కోర్సులతో బి యస్సి మ్యాథ్స్ కంప్యూటర్ సైన్స్ కెమిస్ట్రీ ఫిజిక్స్ బోటనీ జువాలజీ స్టాటటిక్స్  బికాం జనరల్  బికాం కంప్యూటర్స్ అప్లికేషన్  బి ఏ ఏకనామిక్స్ పొలిటికల్ సైన్స్  హిస్టరీ లతో పాటు యం ఏ ఏకనామిక్స్  యంకాం,యం యస్సి అక్వాకల్చర్యం  యస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ యం యస్సి  బోటనీ వంటి పి జి కోర్సులు నిర్వహించబడుతున్నాయని ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడ్మిషన్ లు పొందవచ్చని  ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం తెలియజేసార   ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ టి శ్రీకృష్ణ,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా బూసి వెంకటస్వామి ,అకడమిక్ కో ఆర్డినేటర్ జి సుమలత
జువాలజీ శాఖాధిపతి డా యం రామకృష్ణ  ఆంగ్ల విభాగాధిపతి కె శామ్యూల్ అడ్మిషన్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

వేగుచుక్క దినపత్రిక | © 2026 [illegible] All Rights Reserved



# డిగ్రీ కనీస ఫీజు 13 వేలు

- అన్ని గ్రూపులకు 17.5% పెంపు ప్రతిపాదన
- బీకాం రూ.14 వేలు.. బీఎస్సీ 17,500
- బీసీఏ, బీబీఏ, బీబీఎం 21 వేలు
- బీఫార్మసీ, ఫార్మా-డి 45 వేలు
- అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం
- 11 వరకు రిజిస్ట్రేషన్లకు గడువు

అమరావతి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కోర్సుల కనీస ఫీజును పెంచాలని విద్యా శాఖ ప్రతిపాదించింది. డిగ్రీలో అన్ని గ్రూపుల ఫీజులను కనీసం 17.5 శాతం పెంచేలా చర్యలు ప్రారంభించింది. ఉన్నత విద్యా కోర్సుల తుది ఫీజుల ప్రక్రియ ఇటీవల ప్రారంభమైంది. ఫీజుల ఖరారుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున ఈలోగా కౌన్సెలింగ్ కోసం కనీస ఫీజును పెంచారు. ఇటీవల ఇంజనీరింగ్ కోర్సుల కనీస ఫీజులను కూడా ప్రభుత్వం పెంచింది. ఈ తాత్కాలిక ఫీజులతో కౌన్సెలింగ్ పూర్తి చేసి, అనంతరం నిర్ణయించే తుది ఫీజులను ఈ అడ్మిషన్లకు అమలు చేస్తారు. కొత్త ప్రతిపాదనల ప్రకారం బీఏ ఫీజు రూ.11 వేల నుంచి రూ.13 వేలకు పెరిగింది. బీకాం ఫీజు రూ.12 వేల నుంచి రూ.14 వేలకు పెరిగింది. బీఎస్సీకి రూ.17,500, బీబీఏ, బీబీఎం ఫీజు రూ.21 వేలు, బీసీఏకు రూ.21 వేలుగా ప్రతిపాదించారు. ఒకేషనల్ కోర్సు ఫీజు రూ.17,500, బీహెచ్ఎం/బీహెచ్ఎంసీటీకి రూ.35 వేలుగా ప్రతిపాదించారు. అలాగే లా కోర్సుల్లో మూడేళ్ల ఎల్ఎల్బీకు రూ.16 వేలు, ఐదేళ్ల ఎల్ఎల్బీకు రూ.15 వేలు, ఎంఎల్/ఎల్ఎల్ఎం ఫీజు రూ.22 వేలుగా ప్రతిపాదన చేశారు. బీఫార్మసీ, ఫార్మా-డి ఫీజు రూ.45 వేలుగా ఉంటుంది. ఈ ప్రతిపాదనలకు మంత్రి లోకేశ్ ఆమోదం లభించాల్సి ఉంది. ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటారు. అనంతరం ఉన్నత విద్యాశాఖ ఫీజులపై జీవోలు జారీ చేస్తుంది. డిగ్రీ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైనందున వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## కౌన్సెలింగ్ ప్రారంభం

డిగ్రీ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌కు ఉన్నత విద్యా శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. బుధవారం విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ నెల 11 వరకు విద్యార్థులు కామన్ అడ్మిషన్స్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 20 వరకు సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. 15 నుంచి 19 వరకు విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలి. గతేడాది తరహాలోనే ఆన్‌లైన్‌లో, కాలేజీ లాగిన్ ద్వారా రెండు రూపాల్లో విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చు. కాలేజీ లాగిన్‌లో ఆప్షన్లు పెట్టుకుంటే అదే మొదటి ప్రాధాన్యం అవుతుంది. 20న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుంది. 26న సీట్లు కేటాయిస్తారు. 27 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. 27 నుంచి 29 వరకు విద్యార్థులు తమ అడ్మిషన్లను ధ్రువీకరించుకోవాలి.

# శ్రీ ఏయస్‌యన్‌యం ప్రభుత్వ కళాశాలలో ప్రారంభమైన డిగ్రీ ప్రవేశాలు





పాలకొల్లు,ఆగస్టు 06,(గ్రేటర్ టుడే) : స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి) లో డిగ్రీ కోర్సులలో ఆన్లైన్ లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితే ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాలతో పాటు కళాశాలలో అందించబడుతున్న కోర్సుల వివరాలు దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వంచే నడపబడుతున్న హాస్టల్ సౌకర్యాల గూర్చి వివరించారు. అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వయంప్రతిపత్తి కలిగి నోడల్ సెంటర్ గా వ్యవహరింపబడుతూ జాబ్ మేళా ద్వారా క్యాంపస్ సెలక్షన్లు జరపుతున్నామని కళాశాలలో విశాలమైన ప్రాంగణం ఆటస్థలాలు ప్రయోగ శాలలు డిజిటల్ క్లాసురూమ్స్ లతో పాటు విద్యార్థునులకు టైలరింగ్ శిక్షణ మగ్గం వర్క్ ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ విద్యార్థులకు ఏసి మోకానిజంలో శిక్షణ స్నానం చేసే సబ్బుల తయారీలో శిక్షణ సేంద్రీయ ముడి పదార్థాలను ఉపయోగించి చాక్లెట్ల తయారీలో శిక్షణ వంటివి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ఫీజులు చాలా తక్కువని నిష్ణాతులైన అధ్యాపకుల బృందంతో నిరంతర సిసి కెమెరాల పర్యవేక్షణలో కళాశాల నడపబడుతుందని సింగల్ మేజర్ కోర్సులతో బియస్సీ (మ్యాథ్స్ /కంప్యూటర్ సైన్స్ /కెమిస్ట్రీ/ఫిజిక్స్ /బోటనీ/ జువాలజీ/స్టాటటిక్స్ ) ,బికాం (జనరల్ ),బికాం కంప్యూటర్స్ అప్లికేషన్ ,బిఏ (ఏకనామిక్స్ /పొలిటికల్ సైన్స్ /హిస్టరీ) లతో పాటు యంఏ ఏకనామిక్స్ , యంకాం,యంయస్సీ (అక్వాకల్చర్), యంయస్సీ (అర్గానిక్ కెమిస్ట్రీ),యంయస్సీ (బోటనీ)వంటి పిజి కోర్సులు నిర్వహించబడుతున్నాయని ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చని ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీకృష్ణ,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా బూసి వెంకటస్వామి, అకడమిక్ కో ఆర్డినేటర్ జి సుమలత, జూవాలజీ శాఖాధిపతి డా యం రామకృష్ణ ,ఆంగ్ల విభాగాధిపతి, కె శామ్యూల్ అడ్మిషన్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ఏ యస్ యన్ యం ప్రభుత్వ కళాశాలలో ప్రారంభమైన డిగ్రీ ప్రవేశాలు





పాలకొల్లు టౌన్. **కోస్టల్ జర్నలిస్ట్ ప్రత్యేక ప్రతినిధి :** స్థానిక శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వకళాశాల(స్వయంప్రతిపత్తి) లో డిగ్రీ కోర్సులలో అడ్మిషన్ లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరితే ప్రభుత్వం నుండి అందే వివిధ పథకాలతో పాటు,కళాశాలలో అందించబడుతున్న కోర్సుల వివరాలు ,దూర ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వంచే నడపబడుతున్న హాస్టల్ సౌకర్యాలగూర్చి వివరించారు. అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వయంప్రతిపత్తి కలిగి నోడల్ సెంటర్ గా వ్యవహరించబడుతూ జాబ్ మేళా ద్వారా క్యాంపస్ సెలక్షన్ లు జరుపుతున్నామని, కళాశాల లో విశాలమైన ప్రాంగణం ఉంది, ఆటస్థలాలు, సొంత ప్రయోగశాలలు, డిజిటల్ క్లాసురూమ్స్ లతో పాటు విద్యార్థునులకు టైలరింగ్ శిక్షణ, మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ, శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ, విద్యార్థులకు ఏ సి మెకానిజంలో శిక్షణ, స్నానం చేసే సబ్బుల తయారీలో శిక్షణ,సేంద్రీయ మడి పదార్థాలను ఉపయోగించి రాఖీ ల తయారీలో శిక్షణ వంటివి ఏర్పాటు చేసినట్లు తెల్పారు.ప్రభుత్వ కళాశాలలో ఫీజులు చాలా తక్కువని ,నిష్ణాతులైన అధ్యాపకుల బృందంతో నిరంతర సిసి కెమెరాల పర్యవేక్షణలో కళాశాల నడపబడుతుందని, సింగిల్ మేజర్ కోర్సులతో బి యస్సీ (మ్యాథ్స్ /కంప్యూటర్ సైన్స్ /కెమిస్ట్రీ/ఫిజిక్స్ /బోటనీ/ఆక్వాకల్చర్/స్టాటిస్టిక్స్ ) , బికాం (జనరల్ ), బికాం కంప్యూటర్స్ అప్లికేషన్ ,బి ఏ (ఎకనామిక్స్ /పొలిటికల్ సైన్స్ / హిస్టరీ) లతో పాటు యం ఏ ఎకనామిక్స్, యంకాం, యం యస్సీ (ఆక్వాకల్చర్) , యం యస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ), యం యస్సీ (బోటనీ)వంటి పి జి కోర్సులు నిర్వహించబడుతున్నాయని ఆసక్తి గల విద్యార్థులు నేరుగా కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అడ్మిషన్ లు పొందవచ్చని ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వైస్ప్రిన్సిపాల్ టిశ్రీకృష్ణ,ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా బూరి వెంకటస్వామి, అకడమిక్ కో ఆర్డినేటర్ జి సుమలత, జూవాలజీ శాఖాధిపతి డా యం రామకృష్ణ, ఆంగ్ల విభాగాధిపతి కె శామ్యూల్, అడ్మిషన్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ కనకలక్ష్మి తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

TA VEEDHI, FERRY ROAD, OLD POST OFFICE, I TOWN AREA, VISAKHAPATAM-530001, ANDHRA PRADESH, ON BEHALF OF KAARI MENU
O.2,RCC BUILDING, PANTULUGARIMEDA, OLD GAJUWAKA,VISAKHAPATAM-530026, ANDHRA PRADESH PUBLISHED FROM OWNED KAARI
WN AREA, VISAKHAPATAM-530001, ANDHRA PRADESH, EDITOR : KAARI MENU KEERTHANA RAO, RNI NO:APTEL/2022/82035 , CELL NO

10-08-2026

Name of the Activity: Solar Business Training program Closing Ceremony




## పాలకొల్లులో ముగిసిన సౌర వ్యాపార శిక్షణా తరగతులు

పాలకొల్లులోని శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన మూడో బ్యాచ్ సౌర వ్యాపార శిక్షణా తరగతులు నేటితో ముగిసినట్లు ప్రిన్సిపల్ కె. రత్న మాణిక్యం తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర వహిస్తాయని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

**11-08-2026**

Name of the Activity: Hr Ghar Tiranga rally




### పాలకొల్లులో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

పాలకొల్లులోని శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రిన్సిపల్ కె.రత్నమాణిక్యం తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు వంద మీటర్ల జాతీయ జెండాను చేతబూని, దేశభక్తి నినాదాలతో పురవీధుల గుండా ఉత్సాహంగా ర్యాలీ చేపట్టారు.

13-08-2026

Name of the Activity: National Librarians Day

సాక్షి

# ఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం

పాలకొల్లు సెంట్రల్: గ్రంథాలయాలు విజ్ఞానగనులని వాటిని ఎంతగా ఉపయోగించుకుంటే అంత జ్ఞానం పొందొచ్చని ప్రిన్సిపాల్ కె.రత్నమాణిక్యం అన్నారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ పితామహుడు సీఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం మాట్లాడుతూ సాంకేతిక యుగానికి అనుగుణంగా డిజిటల్ లైబ్రరీల ద్వారా లభిస్తున్న విస్తృత సమాచారాన్ని, ఈ బుక్స్, ఆన్‌లైన్ జర్నల్స్ వంటి డిజిటల్ కంటెంట్‌ను విద్యార్థులు నిరంతరం ఉపయోగించుకుంటూ తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. లైబ్రేరియన్ వీవీసీహెచ్ రమేష్, అధ్యాపకులు బూసి వెంకటస్వామి, జి సుమలత, కె శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ పాలకుల దినోత్సవంలో పాల్గొన్న వక్తలు

## గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ 134వ జయంతి

స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ సియాలి రామామృత రంగనాథన్ 134వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ వర్దనపు శాంతకుమార్, కేవీపీ సత్యనారాయణ, ఎంఎస్‌వీ సాంబశివరావు, జి.సీతారాం, కొప్పినీడి కళ్యాణ్‌కుమార్, వీఎస్ఎన్ మూర్తి, మహమ్మద్ సలావుద్దీన్, జి.మల్లికార్జునరావు, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

13/08/2026 | Narasapuram | Page : 9

Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# రంగనాథన్ సేవలు ప్రశంసనీయం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల పాలకవర్గం, సిబ్బంది

